సాక్షి
అనకాపల్లి
ఆదివారం । 28 । జనవరి । 2024

పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి





సిద్ధం సభకు భారీగా తరలివచ్చిన జనసందోహంలో ఓ భాగం

సై జగనన్నా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బలగం.. దండులా కదిలివచ్చింది. జననేత తను చూడ్డానికి.. వీలైతే మాట్లాడ్డానికి.. అవకాశం దొరికితే కరచాలనం చేయడానికి యువకులు, యువతులు, మహిళలు పోటెత్తారు. ఉత్తరాంధ్ర దారులన్నీ 'సిద్ధం' సభ వైపు కదలగా.. బంగాళాఖాతం చెంత జన సునామీ చుట్టేసింది. లక్షల గొంతుకలు ఒక్కటై.. జగన్ కావాలి.. మళ్లీ జగనే రావాలి అంటూ నినదించడంతో సాగరఘోష చిన్నబోయింది. వందలాదిగా బస్సులు.. వేలాదిగా కార్లు, ఆటోలు.. ఇలా అనేక వాహనాలతో వచ్చిన ప్రజలతో సంగివలస ప్రాంతం జనసంద్రమైంది. విశాఖ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన సభతో ఉత్తరాంధ్ర ఉప్పొంగగా.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాటలు జనం గుండెలను తాకాయి. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాయి. రణరంగంలో మేము సైతం 'సిద్ధం' అంటూ పార్టీ శ్రేణులు సమరోత్సాహంతో అధినేతకు జై కొట్టారు. **– సాక్షి, విశాఖపట్నం**



ర్యాంప్‌పై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

- వైఎస్సార్ సీపీ కుటుంబ సమావేశంలో ఎన్నికల శంఖారావం పూరించిన సీఎం వైఎస్ జగన్
- చేసిన మేలు ప్రతి గడపకు వెళ్లి వివరించాలని దిశానిర్దేశం
- కార్యకర్తలలో ఉత్సాహం నింపిన ముఖ్యమంత్రి
- ఎన్నికల యుద్ధానికి 'సిద్ధం' అంటూ నినదించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు
- సీఎం పిలుపుతో సమరోత్సాహంతో కదిలిన ఉత్తరాంధ్ర

భీమిలి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించారు. నియోజకవర్గంలోని సంగివలస వద్ద జరిగిన 'సిద్ధం' సభకు ఉత్తరాంధ్ర జిల్లాల్లోని 34 నియోజకవర్గాల నుంచి పార్టీ కేడర్ అంతా కదిలి వచ్చింది. గత సమావేశాల కంటే భిన్నమైన 'సిద్ధం' సభ లక్షలాది జనంతో కిక్కిరిసిపోయింది. గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన బూటకపు హామీలు, చేసిన దుర్మార్గాలను ఎండగడుతూ.. వైఎస్సార్ సీపీ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై జరిగిన సభలో సీఎం జగన్ చేసిన ప్రసంగానికి ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. 56 నెలల పాలనలో అందించిన సంక్షేమాభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని.. దుష్టచతుష్టయంపై సోషల్ మీడియా వేదికగా పోరాడాలని ఇచ్చిన పిలుపు పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహం నింపింది. గ్రామాల చెంతకే ప్రభుత్వ పాలన, విద్య, వైద్యం తీసుకొచ్చామని.. మీ జగనన్న చెప్పినట్లుగా ప్రతి పేదోడి ఇంటికి వెళ్లి మనం చేసిన మంచిని వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మరో 70 రోజుల్లో రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో యుద్ధానికి సిద్ధం కావాలని ఆయన పార్టీ కేడర్‌ను సమాయత్తం చేశారు. బిగ్ ర్యాంప్‌పై నుంచి నడుచుకుంటూ ప్రజలకు అభివాదం చేశారు. జై జగన్.. మళ్లీ సీఎం వైఎస్ జగన్ అనే నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తిపోయింది. రానున్న సార్వత్రిక ఎన్నికల సమరానికి మేము సైతం సిద్ధం అంటూ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు గట్టి మద్దతు తెలిపారు. 75 నిమిషాల పాటు సీఎం ప్రసంగించగా.. ఆయన మాట్లాడుతున్నంత సేపు ''వుయ్ వాంట్ సీఎం.. వన్స్ మోర్ సీఎం''.. ''ఎన్నికల యుద్ధానికి సై..'' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా వైఎస్సార్ సీపీ శ్రేణులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. లబ్ధి పొందిన ప్రతీ కుటుంబం నుంచి స్టార్ క్యాంపెయినర్లు రావాలని సీఎం పిలుపునివ్వగా.. మేము సిద్ధం అంటూ జెండాలు పైకెత్తి.. సై అన్నారు.

సభ జరిగిందిలా..

మధ్యాహ్నం 3 గంటల నుంచే పలువురు మంత్రులు, నేతలు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. తొలుత పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు ప్రసంగించారు. అనంతరం డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మంత్రి ధర్మాన ప్రసాదరావు, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ విమానాశ్రయం నుంచి 3.55 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకున్నారు.

తొలుత మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. సాయంత్రం 4.10 గంటలకు ప్రసంగం ప్రారంభించారు. 5.25 గంటల వరకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును ప్రతి కుటుంబానికి వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం ఎన్నికల శంఖారావం పూరించారు. అక్కడ నుంచి 10 నిమిషాల పాటు బహిరంగ సభలో ఏర్పాటు చేసిన ర్యాంప్‌పై నుంచి కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ నడిచారు. సభ పూర్తయిన తర్వాత తిరిగి సంగివలస వద్ద హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో సాయంత్రం 5.55 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు.



సిద్ధం ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న పార్టీ కార్యకర్తలు



మేము సైతం సిద్ధం..

పాల్గొన్న ప్రముఖులు

బహిరంగ సభలో వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్లు వైవీ సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ, స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, డిప్యూటీ సీఎంలు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు, మంత్రులు విడదల రజని, ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, గుడివాడ అమర్‌నాథ్, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, ధర్మాన కృష్ణదాస్, మజ్జి శ్రీనివాసరావు, పరీక్షిత్‌రాజు, చిట్టి పాల్గుణ, బొడ్డేడ ప్రసాద్, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, భీశెట్టి వెంకట సత్యవతి, బెల్లాన చంద్రశేఖర్, విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి బొత్స ఝాన్సీ, శ్రీకాకుళం పార్లమెంట్ ఇన్‌చార్జి పేరాడ తిలక్, జిల్లా పరిషత్ చైర్మన్లు జె.సుభద్ర, పిరియ విజయ, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, వరుదు కల్యాణి, దువ్వాడ శ్రీనివాస్, డాక్టర్ పి.సురేష్‌బాబు, రఘురాజ్, కుంభా రవిబాబు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పెట్ల ఉమాశంకర్ గణేష్, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, గొల్ల బాబూరావు, కె.భాగ్యలక్ష్మి, తిప్పల నాగిరెడ్డి, పాముల పుష్పశ్రీ వాణి, వాసుపల్లి గణేష్ కుమార్, యూవీ రమణమూర్తిరాజు, కంబాల జోగులు, కడిబండి శ్రీనివాసరావు, బద్దుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య, కంబాల జోగులు, సమ్మంగి చిన అప్పలనాయుడు, అలజంగి జోగారావు, విశ్వసరాయి కళావతి, గొర్లె కిరణ్‌కుమార్, రెడ్డి శాంతి, సమన్వయకర్తలు కె.కె.రాజు, ఆడారి ఆనంద్ కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు డాక్టర్ కలే రాజేష్, దువ్వాడ శ్రీనివాస్, మలసాల భరత్‌కుమార్, ఉరుకూటి రామచంద్రరావు, రాష్ట్ర, జిల్లా కార్పొరేషన్ చైర్మన్లు జాన్ వెస్లీ, శోభాస్వాతిరాణి, పిల్లా సుజాత, చొక్కాకుల వెంకటరావు, మాధవీవర్మ, కొండా రాజీవ్ గాంధీ, కె.వి.బాబా, ప్రభుత్వ సలహాదారుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షుడు ధనుంజయ్‌రెడ్డి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి, ఎంఎస్ఎంఈ ప్రభుత్వ సలహాదారుడు మిలీనియం శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కె.సతీష్, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్, రాష్ట్ర వైఎస్సార్ సీపీ కార్యకర్తల కోఆర్డినేటర్ పుత్తా ప్రతాప్ రెడ్డి, నవరత్నాల వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణ మూర్తి, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు, రొంగలి జగన్నాథం, చిక్కాల రామారావు, ఐహెచ్ ఫరూఖీ, చింతలపూడి వెంకట్రామయ్య, కాశీ విశ్వనాథం, శ్రీనివాసరెడ్డి, వీసం రామకృష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దామ సుబ్బారావు, పీలా ఉమారాణి, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు శ్రీవత్సవ్, రవిరెడ్డి, ముఖ్య నాయకులు, రాష్ట్ర, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేద్దాం



భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇదే ఉత్సాహం.. స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పిలుపునిచ్చారు. మరోమారు పార్టీని గెలుపించుకుందామన్నారు. ప్రతిపక్షాల కుట్రలను ఛేదించేందుకు అంతా ముఖ్యమంత్రి వెంట నడిచి పోరాటం చేసేందుకు సిద్ధం కావాలన్నారు.

ఆత్మీయ స్వాగతం.. వీడ్కోలు

సాక్షి, విశాఖపట్నం: 'సిద్ధం' భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. శనివారం మధ్యాహ్నం 3.12 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, అరకు ఎంపీ గొడ్డేటి మాధవిపుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం విశాఖ విమానాశ్రయం నుంచి 3.26గంటలకు హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి బయలుదేరి భీమిలి మండలం సంగివలస వద్ద హెలీ ప్యాడ్ కు చేరుకున్నారు. అక్కడ నుంచి సభాస్థలి వద్దకు 3.55 గంటలకు చేరుకున్నారు. బహిరంగ సభ ముగిసిన తర్వాత తిరిగి హెలీప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో సాయంత్రం 5.55 గంటలకు విశాఖ విమానాశ్రయానికి వచ్చారు. అక్కడ ప్రజా ప్రతినిధులు, జేసీ విశ్వనాథన్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ సీఎంకు ఆత్మీయ వీడ్కోలు పలికారు.



సీఎం వైఎస్ జగన్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్



సాంస్కృతిక ప్రదర్శనలతో ఉర్రూతలూగిస్తున్న వంగపండు ఉష బృందం



పెత్తందారుల కటౌట్‌లు

క్లుప్తంగా

జోనల్ కమిషనర్‌గా శైలజావల్లి

అనకాపల్లి: అనకాపల్లి జోనల్ కమిషనర్‌గా నియమితులైన శైలజావల్లి సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నట్టు జోనల్ సిబ్బంది తెలిపారు. రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా)లో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఆమె ఇక్కడికి బదిలీపై వస్తున్నారు. ప్రస్తుత జెడ్సీ సుర వెంకటరమణ సాలూరు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లనున్నారు.

తత్కాల్‌లో ఇంటర్ పరీక్ష ఫీజు కట్టే అవకాశం

యలమంచిలి రూరల్: మార్చిలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తత్కాల్ కింద పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.సుజాత తెలిపారు. ఈ నెల 29 వరకు రూ.3 వేల అపరాధ రుసుంతో పరీక్ష ఫీజును సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని ఆమె చెప్పారు. విద్యార్థులు చెల్లించిన ఫీజును కళాశాలల ప్రిన్సిపాళ్లు ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా చలానాలు జనరేట్ చేసి ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాలని ఆమె చెప్పారు.

వైభవంగా గౌరీపరమేశ్వరుల మహోత్సవం

- గవరపాలెంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు


కళాకారుల ప్రదర్శనలో ఆంజనేయ వేషధారి


గౌరీపరమేశ్వరులను దర్శించుకుంటున్న మంత్రి అమర్‌నాథ్, సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్

అనకాపల్లి: గవరపాలెంలో గౌరీపరమేశ్వరుల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం తెల్లవారుజాము నుంచి ఇక్కడ ప్రారంభమైన ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన నేల వేషాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్టేజ్ ప్రోగ్రాలు ఉత్సాహం పంచాయి. ఈ సందర్భంగా స్వామిఅమ్మవార్లను మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్, ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాలను బహూకరించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. తొలుత అమ్మవారి ఉత్సవ రథాన్ని కేంద్ర విజిలెన్స్ కార్యదర్శి వై.వి.వి.జె.రాజశేఖర్ ప్రారంభించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొణతాల సంతోష్‌అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల నూకమహాలక్ష్మినాయుడు, నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, కనకదుర్గ అమ్మవారి దేవస్థానం వ్యవస్థాపకుడు పీవీ రమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం ఆధునికీకరణ


ఇండోర్ స్టేడియం ఆధునికీకరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అమర్‌నాథ్, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎంపీ సత్యవతి


కలెక్టరేట్ ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్, కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి

- రూ. 2 కోట్లతో పనులకు శ్రీకారం
- రూ.11.50 కోట్లతో కలెక్టరేట్‌కు రోడ్డు
- శంకుస్థాపన చేసిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్

తుమ్మపాల: మారుమూల గ్రామాల్లో క్రీడాకారులను గుర్తించడానికి ×ఆడుదాం ఆంధ్రా×తో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు పెద్దపీట వేశారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం ఆధునికీకరణకు, మండలంలోని శంకరంలో కలెక్టరేట్ రోడ్డు పనులకు శనివారం ఆయన కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎంపీ బీవీ సత్యవతిలతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జాతీయ రహదారికి అనుసంధానంగా కలెక్టరేట్ ముఖ ద్వారం(ఆర్చి)ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు, అధికారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శంకరం జాతీయ రహదారి నుంచి కలెక్టరేట్‌తోపాటు, పోలీస్ కార్యాలయం వరకు ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.11.50 కోట్లతో రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు. చిన్నతనం నుంచి క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే ఆరోగ్యంతోపాటు ప్రతిభ చూపి ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తూ.. క్రీడా మైదానాలను అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి తోడుగా జిల్లాలో ఎన్టీపీసీ (సింహాద్రి) అందిస్తున్న రూ.2.50 కోట్ల సీఎస్సార్ నిధులతో స్టేడియంలో మరిన్ని ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ సౌకర్యాలు ఉపయోగించుకుంటూ క్రీడల్లో జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకురావాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనటువంటి నిధులను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి మౌలిక సౌకర్యాలు కల్పనలో వెనకడుగు వేయలేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్, జేసీ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా, ఆర్డీవో ఏ చిన్నికృష్ణ, జీవీఎంసీ జెడ్సీ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, కార్పొరేటర్ కొణతాల నీలిమ, సంస్థ ఏజీఎంలు బీబీ పాత్రా, డాక్టర్ వీ జయం హెచ్‌ఆర్ మేనేజర్ కే ప్రకాశరావు, గృహ నిర్మాణ శాఖ పీడీ కే రమామణి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, సర్పంచ్ పసుపులేటి లక్ష్మి పాల్గొన్నారు.

మహిళల కబడ్డీ విజేత విశాఖ


పోటాపోటీగా మహిళల కబడ్డీ

- ముగిసిన రాష్ట్రస్థాయి పోటీలు

చోడవరం: మూడు రోజులపాటు ఎంతో ఉత్కంఠగా జరిగిన రాష్ట్ర స్థాయి మహిళలు, జిల్లా పురుషుల కబడ్డీ పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. రాష్ట్ర స్థాయి మహిళల కబడ్డీ విజేతగా విశాఖపట్నం జట్టు నిలిచింది. ఈ పోటీల్లో 9 జిల్లాల నుంచి టీమ్‌లు పాల్గొన్నాయి. చోడవరం మండలం అంకుపాలెంలో ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. మూడో రోజు సెమీఫైనల్స్, ఫైనల్స్ జరిగాయి. విశాఖపట్నం జట్టు మొదటి బహుమతి సాధించింది. తూర్పుగోదావరి జిల్లాకు రెండు, విజయనగరం జిల్లాకు మూడో స్థానం లభించాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.

డీపట్టాదారులకు మేలు చేసిన సీఎం జగన్

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


రైతులకు పట్టాలను అందిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

కె.కోటపాడు: రైతాంగానికి అన్ని విధాలుగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి మేలు చేశారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. కె.కోటపాడు మండలంలో తొమ్మిది గ్రామాలకు చెందిన 45 మంది రైతులకు 49 ఎకరాల 89 సెంట్ల డీఫారం భూమికి సంబంధించి శనివారం ఆయన శాశ్వతహక్కు పత్రాలు పంపిణీ చేశారు. వీటితోపాటు ఏడు గ్రామాల్లో 37ఎకరాల బంజరు భూమి సాగు చేసుకుంటున్న 84 మంది రైతులకు డీ-పట్టాలు అందజేశారు. గతంలో డీపట్టా భూములపై క్రయ విక్రయాలకు అవకాశం ఉండేది కాదన్నారు. ఈ నేపథ్యంలో 20 ఏళ్లపాటు డీపట్టా కలిగి సాగులో ఉన్నవారికి అమ్ముకునేందుకు సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. తద్వారా ఆయా కుటుంబాల్లో ఆనందం నింపారన్నారు. పైసా ఖర్చు లేకుండా రైతాంగానికి మేలు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ డి.రమేష్, కింతాడ ఉప సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు పాల్గొన్నారు.

హుషారుగా గుర్రం పందేలు, ఎడ్లబళ్ల పోటీలు


జిల్లా స్థాయి పోటీల్లో పరుగు తీస్తున్న ఎడ్ల బండి

చోడవరం: జిల్లా స్థాయి గుర్రం పందేలు, ఎడ్లబళ్ల పరుగు పోటీలు హోరాహోరీగా సాగాయి. చోడవరం మండలం అంకుపాలెంలో దుర్గాంబిక పండగ సందర్భంగా శనివారం ఈ పోటీలు నిర్వహించారు. గుర్రపు పందాల్లో జిల్లా నలుమూలల నుంచి 18 గుర్రాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో రామన్నపాలేనికి చెందిన చోరమాంబిక విక్రమ గుర్రం విజేతగా నిలిచింది. దాడి నూక హనుమంతు(రాయపురాజుపేట), సాయి విరాట్ సింగపూర్ సత్యనారాయణ(ఎల్.కోట మండలం తలారి) గుర్రాలు ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నాయి. తర్వాత వరుస స్థానాల్లో ఠాగూర్ సింగపూర్ సత్తిబాబు(గవరవరం), సాయితేజ (అంకుపాలెం) చోడమాంబిక విజయ్(రామన్నపాలెం), మోదమాంబ సాయి(గవరవరం) జ్వాలా(అలమండ) గుర్రాలు నిలిచాయి.

ఎడ్ల బళ్ల పోటీ విజేత చోడవరం

జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పరుగు పందేల్లో అభయారోగ్య(చోడవరం) ఎడ్లు విజేతగా నిలిచాయి. గండి వెంకట్రావు(వావిలపాడు), పైడితల్లమ్మ(లెక్కలవానిపాలెం) ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నాయి. తర్వాత వరుస స్థానాల్లో పరవాడ నాయుడు(అర్జునగిరి), సిద్ధి వినాయక(లక్కవరం), కొయిలాడ వెంకట్(కేజేపురం), పాచిలి శ్రీను(ఎం.కోటపాడు) నిలిచి బహుమతులు గెలుచుకున్నాయి. విజేతలకు నగదు, ప్రోత్సాహక బహుమతులు ఉత్సవ కమిటీ ప్రతినిధులు అందజేశారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

- ఏటికొప్పాక రిజర్వ్ ఫారెస్ట్‌లో అధికారుల తనిఖీలు


ఏటికొప్పాక రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో తనిఖీ చేస్తున్న యలమంచిలి అటవీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

యలమంచిలి రూరల్: కోటవురట్ల, యలమంచిలి మండలాల సరిహద్దు అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేటపై శనివారం సాక్షిలో ప్రచురితమైన వార్తకు యలమంచిలి అటవీ పరిధి అధికారులు స్పందించారు. అడవి జంతువుల వేటను అరికట్టేందుకు రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. రేంజ్ అధికారి అనిల్ కుమార్ ఆదేశాలతో యలమంచిలి ఫారెస్ట్ సెక్షన్ అధికారి బి. వెంకటరమణ, బీట్ అధికారులు షేక్ మదీనా, వేణుకుమారి, సిబ్బంది ఏటికొప్పాక వెళ్లి కొంతమంది గ్రామస్తులను ఆరా తీశారు. బహిరంగంగా కణుజు మాంసాన్ని విక్రయిస్తున్నారని చెప్పడంతో ఈ సందర్భంగా వారు అవాక్కయ్యారు. గతంలో నెమళ్లు ఉండేవని, ఇప్పుడు వాటి జాడ లేదని వాపోయారు. సమీపంలో పోలవరం కాలువ, మూడు ముక్కల కొండ ప్రాంతాల్లో తిరిగి వేట ఆనవాళ్ల కోసం తనిఖీలు చేశారు. వేటగాళ్ల కదలికపై సమాచారాన్ని తెలియజేస్తే వారి ఆట కట్టిస్తామన్నారు. అటవీ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.

ఆరోగ్యం మెరుగుపడేంత వరకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ


వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హేమంత్‌కుమార్

కె.కోటపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య సేవలతో ప్రజల చెంతకే స్పెషలిస్ట్ వైద్యం అందనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎ.హేమంత్ కుమార్ అన్నారు. పిండ్రంగిలో శనివారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డీఎంహెచ్‌వో శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య శిబిరంలో రోగుల రిజిస్ట్రేషన్, అందుబాటులో ఉంచిన మందులు, స్పెషలిస్ట్ వైద్యుల వివరాలను ఆయన పీహెచ్‌సీ వైద్యాధికారి శైలజను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి పట్టణాల్లోని కార్పొరేట్ ఆస్పత్రులకు రిఫర్ చేయాలన్నారు. శిబిరంలో 355 మందికి వైద్య పరీక్షలను జరిపారు.

పలు రైళ్లు రీ షెడ్యూల్

తాటిచెట్లపాలెం : ఈస్ట్ కోస్ట్ రైల్వే, ఖుర్దారోడ్ డివిజన్, ఖుర్దారోడ్-బ్రహ్మపూర్ సెక్షన్ పరిధిలో జరుగుతున్న లిమిటెడ్ హైట్ సబ్‌వే పనుల నిమిత్తం ట్రాఫిక్ బ్లాక్ తీసుకుంటున్నందున ఈ మార్గంలో నడిచే పలు రైళ్లు ఆయా తేదీల్లో రీ షెడ్యూల్ చేశారు.

- ఫిబ్రవరి 1వ తేదీన భువనేశ్వర్‌లో మధ్యాహ్నం 12.10 గంటలకు బయల్దేరాల్సిన భువనేశ్వర్-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్(12830) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 3 గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 3.10 గంటలకు బయల్దేరుతుంది.
- ఫిబ్రవరి 1న పూరీలో మధ్యాహ్నం 12 గంటలకు బయల్దేరాల్సిన పూరీ-గుణుపూర్(18417) ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 3 గంటలకు బయల్దేరుతుంది.
- ఈనెల 31న తిరుపతిలో ఉదయం 10.40 గంటలకు బయల్దేరాల్సిన తిరుపతి-పూరీ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది.
- ఈనెల 31న తిరుపతిలో ఉదయం 10.40 గంటలకు బయల్దేరాల్సిన తిరుపతి-పూరీ(17480) ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది.

క్లుప్తంగా

రూరల్ ఎస్ఐగా తేజేశ్వరరావు



అనకాపల్లి: అనకాపల్లి రూరల్ ఎస్ఐగా జి.తేజేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరవాడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించి, సాధారణ బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు చెప్పారు. ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ సీహెచ్ నర్సింగరావు అనకాపల్లి జాతీయ రహదారి పోలీస్ స్క్వాడ్‌కు బదిలీపై వెళ్లారు.

సత్ ప్రవర్తనతో ప్రశాంతత



జైల్‌లో ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రదీప

అనకాపల్లి: క్షణికావేశంలో చేసిన తప్పుల కారణంగా కొంతమంది జైలుశిక్షలు అనుభవిస్తారని, సత్‌ప్రవర్తనతో మెలగడం వల్ల ప్రశాంతమైన వాతావరణంలో జీవించవచ్చని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి.ప్రదీప అన్నారు. స్థానిక మెయిన్‌రోడ్డు సబ్ జైల్‌లో బాలనేరస్తుల గుర్తింపు, న్యాయసహాయం పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు నేరాల గురించి వివరించారు. అనంతరం సబ్‌జైల్లో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ ఎస్.గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షటిల్ బ్యాడ్మింటన్‌లో ద్వితీయ స్థానం



కన్నూరుపాలెం క్రీడాకారులు బాపన్న, లక్ష్మణరావు

కశింకోట: నియోజకవర్గ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలో మండలంలోని కన్నూరుపాలెం జట్టుకు ద్వితీయ స్థానం లభించింది. ఈ పోటీలు శుక్రవారం అనకాపల్లిలో జరిగాయి. ఈ పోటీల్లో కన్నూరుపాలెంకు చెందిన క్రీడాకారులు జి. బాపన్న, కె.లక్ష్మణరావు పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరు కశింకోటలో జరిగిన మండల స్థాయి పోటీలో ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని పలువురు అభినందించారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు గురువారం 6,197 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	3,640	4,760
మొదటి రకం	3,600	4,020
రెండో రకం	3,580	3,740
మూడోరకం	3,300	3,570

అనకాపల్లి సినిమాలు

గుంటూరు కారం	రాజా
గుంటూరు కారం	సత్యనారాయణ స్క్రీన్-1
హనుమాన్	సత్యనారాయణ స్క్రీన్-2
నా సామిరంగ	షిర్డీసాయి
సైంధవ్	పర్తిసాయి
గుంటూరు కారం(రెండు షోలు)	
హనుమాన్	వెంకటేశ్వర
నా సామిరంగ	శ్రీసత్య
హనుమాన్	రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 57 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-3 యూనిట్లు, బి పాజిటివ్-8 యూనిట్లు, ఒ పాజిటివ్-38 యూనిట్లు, ఏబీ పాజిటివ్-5 యూనిట్లు, ఒ నెగిటివ్-2 యూనిట్లు, ఏబీ నెగిటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నీషన్ యు.లోకేష్ (ఫోన్ నంబర్ 9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 367 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 321 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ(ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.



సీఎం సభకు వెళుతున్న కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి, వైఎస్సార్ సీపీ శ్రేణులు



అచ్చెర్ల నుంచి సిద్ధం సభకు బస్సులో బయలుదేరిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



బట్లపూడి నుంచి సభకు బయలుదేరిన కార్యకర్తలు



అక్కిరెడ్డిపాలెం నుంచి సభకు బయలుదేరిన కార్యకర్తలు



సీఎం బహిరంగ సభకు వెళుతున్న ఎంపీపీ గొర్లి సూరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్

మేము సైతం..

- సీఎం సభకు భారీగా తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, జగన్ అభిమానాలు
- మార్మోగిన జై జగన్ నినాదాలు
- దారులన్నీ భీమిలీ వైపే...

విశాఖ జిల్లా సంగివలసలో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సభకు కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు సభకు భారీగా బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో వెళ్లారు. ఈ సందర్భంగా జై జగన్ నినాదాలతో గ్రామాలు మార్మోగాయి.

తుమ్మపాల: భీమిలి మండలం సంగివలసలో నిర్వహించిన సీఎం జగన్ సభకు మండలంలో ప్రతి పల్లె నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, గృహసారథులు, నాయకులు భారీగా తరలివెళ్లారు. శనివారం ఉదయం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు బయలుదేరడంతో స్థానిక నాయకులు బస్సులను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

అనకాపల్లి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పెదిశెట్టి గోవింద్, ఎంపీపీ గొర్లి సూరిబాబు అన్నారు. భీమిలిలో నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు 38 బస్సుల్లో సుమారు రెండు వేల మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అన్నదాతలకు సంక్షేమ పథకాలు అమలు చేసి సీఎం జగన్ ఆదుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు పెతకంశెట్టి శివసత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బీశెట్టి జగన్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, ఎన్టీఆర్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు జి.రామ్మూర్తి, మూనూరు శ్రీనివాస్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు-1 ఉగ్గిన అప్పారావు, 84వ వార్డు ఇన్‌చార్జి కోరుకొండ రాఘవ, పార్టీ నేతలు దాడి బోగలింగం, పలకా సత్యనారాయణ, పల్లేల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కశింకోట: రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పిలుపు మేరకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ సారథ్యంలో మండలంలోని పలు గ్రామాల నుంచి బస్సులు, కార్లలో పెద్ద ఎత్తున శ్రేణులు తరలి వెళ్లారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు, ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, మాజీ ఎంపీపీ మలసాల ధనమ్మ, పార్టీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, వైఎస్ ఎంపీపీలు పెంటకోట జ్యోతి, నమ్మి మీనా, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, పార్టీ మండలాధ్యక్షుడు మలసాల కిషోర్, ఉపాధ్యక్షుడు పెంటకోట శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి లగిశెట్టి గణేష్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు సీఎం సభకు వెళ్లారు.



విజయరామరాజుపేట సచివాలయం నుంచి బహిరంగ సభకు బయలుదేరిన మందపాటి జానకీరామరాజు



మిరియాలకాలనీ నుంచి బహిరంగ సభకు బయలుదేరిన మహిళలు



తుమ్మపాల నుంచి సభకు బయలుదేరిన ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దిలీప్‌కుమార్



కొత్తూరు సచివాలయం నుంచి సభకు వెళుతున్న జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు పెతకంశెట్టి శివసత్యనారాయణ, పార్టీ నాయకులు



కశింకోట నుంచి బయలుదేరుతున్న వైఎస్ ఎంపీపీ ఎంటకోట జ్యోతి, వైఎస్సార్ సీపీ శ్రేణులు



తాళ్లపాలెం నుంచి బస్సులో బయలుదేరిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



బయ్యవరం నుంచి బస్సులో సభకు బయలుదేరిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



బస్సులో సీఎం సభకు వెళుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



సీహెచ్ఎన్ అగ్రహారం నుంచి బయలుదేరిన కార్యకర్తలు

జన జాతర

అనకాపల్లి: గౌరీపరమేశ్వరుల అమ్మవారి సంబరంతో అనకాపల్లి హోరెత్తింది...భారీ విద్యుత్ దీపాల సెట్టింగ్‌లు, డప్పుల మోతలు సాంస్కృతిక కార్యక్రమాలతో గవరపాలెం సందడిగా మారింది. గౌరీపరమేశ్వరుల అమ్మవారి మహోత్సవం శనివారం అంగరంగవైభవంగా జరిగింది. రోడ్లన్నీ జనాలతో కిటకిటలాడాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన నేలవేషాలు, పెద్ద ఎత్తున నిర్వహించిన స్టేజ్ ప్రోగ్రామ్‌లు ఆకట్టుకున్నాయి. యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఊరేగింపును ప్రారంభిస్తున్న కేంద్ర విజిలెన్స్ కార్యదర్శి రాజశేఖర్









సంబరంలో సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల ప్రదర్శనలు

ఆడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు సాగు సూచనలు



ఆడియో కాన్ఫరెన్స్‌లో సలహాలిస్తున్న శాస్త్రవేత్తలు

రావికమతం: కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మత్స్యవానిపాలెం గ్రామ రైతులకు చీడపీడలు, వాటి నివారణకు సలహాలు సూచనలు ఆడియో కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేత్తలు అందించారు. కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజ్‌కుమార్ పలు సలహాలిచ్చారు. వరి మాగాణిలో దుక్కి దున్నకుండానే అపరాలు సాగు చేయడం లాభదాయకమన్నారు. అపరాల పంట తొలినాళ్లలో ఆశించే పురుగులు, వాటి సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. మినప ఆకులపై చిన్న చిన్న రంధ్రాలు కనిపిస్తే, వాటి నివారణకు వేపనూనె లీటరు నీటికి ఐదు మిల్లీ లీటర్లు కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు



కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపీడీవో వి.వి. రవికుమార్, కశింకోట పీహెచ్‌సీ కంటిజెంట్ వర్కర్ భీమరశెట్టి ముసిలినాయుడు, తహసీల్దార్ సురేష్‌నాయుడు

కశింకోట: మండలంలో ఉత్తమసేవలందించిన అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పురస్కారాలు అందజేశారు. మండల అభివృద్ధి అధికారి వి.వి.రవికుమార్, తహసీల్దార్ కె.సురేష్‌నాయుడు, కశింకోట పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుళ్లు ఆర్. సూర్యారావు, ఎం.వి. రామారావు, పంచాయతీ కార్యదర్శులు సంధ్యారాణి(పేరంటాలపా లెం), హరనాథ్(ఉగ్గినపాలెం), స్థానిక పీహెచ్‌సీలో కంటిజెంట్ వర్కర్ భీమరశెట్టి ముసిలినాయుడు, ఎం.ఎల్.హెచ్.వి. కిన్నెర, నర్సీపట్నం జిల్లా కేంద్ర సహ కార బ్యాంక్ శాఖ పర్యవేక్షణాధికారి పి.వి.సత్యనారా యణ(కశింకోట)లకు పురస్కారాలు లభించాయి.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

అనకాపల్లి: పరిశుభ్రమైన తాగునీటిని తాగడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత అన్నారు. స్థానిక వార్డు పరిధిలో అంజయ్యకాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో వాటర్ ట్యాంక్ చుట్టుప్రహరీ నిర్మాణం పనులకు శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. రూ.8.50లక్షల వ్యయంతో ఈ పనులు చేపడుతున్నారు. క్లీనింగ్ పనులు కూడా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశలు వారీగా వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. వార్డులో ఎక్కడైనా సమస్యలు ఉంటే, తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, మాజీ మున్సిపాల్ వైస్‌చైర్మన్ పలకా సత్యనారాయణ, నూకాంబిక ఆలయ డైరెక్టర్ కొండూరు రవీంద్రనాథ్, ఎన్టీఆర్ ఆస్పత్రి డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, స్థానిక నేతలు ఆకుల సంతోష్, అల్లుమళ్ల జయరాం తదితరులు పాల్గొన్నారు.



వాటర్‌ట్యాంక్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ మందపాటి సునీత

రబీ పంటలపై ప్రత్యేక దృష్టి

అనకాపల్లి: జిల్లాలో రైతులు రబీపంటలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ పి.వి.కె.జగన్నాథరావు అన్నారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో శనివారం శాస్త్రవేతలతో టీ అండ్ వీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీసీజన్‌లో ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పెసర, మినుము, నువ్వులు, వేరుశనగ, బొబ్బర్లు, ఉలవులు, జనుము, మొక్కజొన్న వంటి పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు, ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.మోహనరావు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల వర్షాలు కురిసినందున నువ్వులు, అపరాలు, మొక్కజొన్న సాగుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఆశాదేవి, ఆదిలక్ష్మి, కె.వి.రమణమూర్తి, శిరీష, పి.శ్రీదేవి, సీతారామలక్ష్మి, డి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జగన్నాథరావు

నాతవరం ఎంపీడీవో హనుమంతరావు బదిలీ

నాతవరం: స్థానిక ఎంపీడీవో ఎస్.హనుమంతరావు తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన ఆర్నెల్ల క్రితం ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ చేసినట్లుగా కమిషనరేటు నుంచి ఆదేశాలు వచ్చిన విషయం తెలిసిందే. ఇక్కడకు ఇతర జిల్లా నుంచి అధికారి రానున్నట్టు తెలుస్తోంది.

మద్యం కేసులో వ్యక్తి అరెస్టు

అనకాపల్లి: ఓ ఇంటిలోంచి పోలీసులు మద్యం స్వాధీనం చేసుకున్న కేసులో వెల్లంకి లీలామోహన్ గోవింద్ అనే వ్యక్తిని శనివారం అరెస్టు చేశారు. స్థానిక మిరియాల కాలనీలో తాళంవేసి ఉన్న ఇంటిలోంచి సుమారు రూ.2లక్షలు విలువచేసే మద్యాన్ని శుక్రవారం ఎస్ఈబీ సీఐ అనీల్‌కుమార్ స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఇంటి యజమానిని అరెస్టు చేసి విచారిస్తున్నట్టు సీఐ చెప్పారు.

ఘనంగా సాయిబాబా తీర్థ మహోత్సవం



విద్యుద్దీపాలంకరణలో సాయిబాబా మందిరం



సాయిబాబాను దర్శించుకుంటున్న మలసాల భరత్‌కుమార్



తీర్థంలో జనం సందడి



రంగుల రాట్నంపై తిరుగుతున్న యువత

కశింకోట: మండలంలోని చింతలపాలెంలో శనివారం రాత్రి సాయిబాబా తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంది. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ తదితరులు తీర్థ మహోత్సవానికి హాజరయ్యారు. వారిని ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించింది. సర్పంచ్ కొట్టి రాము తదితరులు పాల్గొన్నారు. జాతీయ రహదారిపై మహిళల అలంకరణ వస్తువులు, పిల్లల ఆట వస్తువులు, తిను బండారాలు అమ్మకాలు జోరుగా సాగాయి. రంగుల రాట్నాలపై యువతీ యువకులు ఉత్సాహంగా తిరిగారు. తీర్థం సందర్భంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకల నియంత్రణకు సీఐ ఎం.వినోద్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు చేపట్టారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల నిమజ్జనం

మాకవరపాలెం: గౌరీపరమేశ్వరుల నిమజ్జన మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. లచ్చన్నపాలెంలో మూడు రోజులపాటు ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శనివారం గ్రామస్తులంతా గౌరీపరమేశ్వరుల విగ్రహాలను పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అనంతరం నిమజ్జనం చేశారు.



గౌరీపరమేశ్వరులను ఊరేగిస్తున్న గ్రామస్తులు

కన్నూరుపాలెం విద్యార్థినికి జాతీయ ప్రతిభా ఉపకార వేతనం



కన్నూరు అనూరాధ

కశింకోట: మండలంలోని కన్నూరుపాలెం హైస్కూలుకు చెందిన 8వ తరగతి విద్యార్థిని కన్నూరు అనూరాధ జాతీయ ప్రతిభా ఉపకార వేతనం(ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైంది. గత ఏడాది జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ చూపింది. ఈమెకు ఇంటర్మీడియెట్ వరకు ఏటా రూ.12,500 ఉపకార వేతనంగా లభించనుందని హెచ్‌ఎం ఎస్. రామప్రసాద్ తెలిపారు. అనూరాధను హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయ సిబ్బంది శనివారం అభినందించారు.